# శ్రీ అన్నపూర్ణాదేవి మంత్రం - అష్టోత్తరం - అష్టకం - స్తోత్రం

# కాశీ లో మాత కధ – విశిష్టత

(4వ రోజు – ఆశ్వయుజ చవితి – శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణ)

# శ్రీ చక్రార్చన



సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019

# శ్రీ అన్నపూర్ణాదేవి మంత్రం - అష్టోత్తరం - అష్టకం - స్తోత్రం - కాశీ లో మాత కధ - విశిష్టత

******************

(4వ రోజు – ఆశ్వయుజ చవితి – శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణ)

(కూష్మాండ:: నాలుగవ స్వరూప నామం కూష్మాండ. అంటే బూడిద గుమ్మడికాయ ఈమె తేజోమయి. ఎనిమిది భుజాలతో విరాజిల్లుతుండటం వల్ల ఈమెను 'అష్టభుజదేవి' అని కూడా అంటారు)

"ఉర్వీ సర్వజయేశ్వరీ జయకరీ మాతాకృపాసాగరీ
నారీనీల సమానకుంతల ధరీ నిత్యాన్నదానేశ్వరీ
సాక్షాన్ మోక్షకరీ సదాశుభకరీ కాశీపురాధీశ్వరి
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ" ||

" హ్రీం శ్రీం క్లీం ఓం నమో భగవత్యన్నపూర్ణేశి మమాభిలషిత మహిదేవ్యన్నం స్వాహా " ||

అనే మంత్రం జపించాలి. అమ్మవారికి దధ్యన్నం, కట్టెపొంగలి నివేదించాలి. అన్నపూర్ణ అష్టోత్తరం, స్తోత్రాలు పారాయణం చేయాలి.

## ::అన్నపూర్ణ అష్టోత్తరం::

***********

ఓం అన్నపూర్ణాయై నమః

ఓం శివాయై నమః

ఓం దేవ్యై నమః

ఓం భీమాయై

ఓం పుష్ట్యై నమః

ఓం సరస్వత్యై నమః

సర్వజ్ఞాయై నమః

ఓం పార్వత్యై నమః

ఓం దుర్గాయై నమః

ఓం శర్వాణ్యై నమః

ఓం శివవల్లభాయై నమః

ఓం వేదవేద్యాయై నమః

ఓం మహావిద్యాయై నమః

ఓం విద్యాదాత్ర్యై నమః

ఓం విశారదాయై నమః

ఓం కుమార్యై నమః

ఓం  త్రిపురాయై నమః

ఓం బలాయై నమః

ఓం లక్ష్మ్యై నమః

ఓం శ్రీయై  నమః

భయహారిణ్యై నమః

ఓం భవాన్యై  నమః

ఓం విష్ణుజనన్యై నమః

ఓం బ్రహ్మాదిజనన్యై నమః

ఓం గణేశ జనన్యై నమః

ఓం శక్త్యై నమః

ఓం కుమారజనన్యై నమః

ఓం శుభాయై నమః

ఓం భోగప్రదాయై నమః

ఓం భగవత్యై నమః

ఓం భక్తాభీష్టప్రదాయిన్యై నమః

ఓం భవరోగహరాయై నమః

ఓం భవ్యాయై నమః

ఓం శుభ్రాయై నమః

ఓం పరమమంగళాయై నమః

ఓం భవాన్యై నమః

చంచలాయై నమః

ఓం గౌర్యై నమః

ఓం చారుచంద్రకళాధరాయై నమః

ఓం విశాలక్ష్యై నమః

ఓం విశ్వమాత్రే నమః

ఓం విశ్వవంద్యాయై నమః

ఓం విలాసిన్యై నమః

ఓం ఆర్యాయై నమః

ఓం కల్యాణ నిలయాయై నమః

ఓం రుద్రాణ్యై

కమలాసనాయై నమః

ఓం శుభప్రదాయై /

ఓం శుభావర్తాయై నమః

ఓం వృత్తపీనపయోధరాయై నమః

ఓం అంబాయై నమః

ఓం సంహారమథన్యై నమః

ఓం మృడాన్యై నమః

ఓం సర్వమంగళాయై నమః

ఓం విష్ణు సంసేవితాయై నమః

ఓం సిద్ధాయై నమః

ఓం బ్రహ్మణ్యై నమః

ఓం సురసేవితాయై నమః

ఓం పరమానందాయై నమః

ఓం శాంత్యై నమ

ఓం పరమానందరూపిణ్యై నమః

ఓం పరమానంద జనన్యై నమః

ఓం పరానంద ప్రదాయిన్యై నమః

ఓం పరోపకార నిరతాయై నమః

ఓం పరమాయై నమః

ఓం భక్తవత్సలాయై నమః

ఓం పూర్ణచంద్రాభ వదనాయై నమః?

ఓం పూర్ణచందనిభాంశుకాయై నమః

ఓం శుభలక్షణ సంపన్నాయై నమః

ఓం శుభానంద గుణార్ణవాయై నమః

ఓం శుభసౌభాగ్యనిలయాయై నమః

ఓం శుభదాయై నమః

ఓం రతిప్రియాయై నమః

ఓం చండికాయై నమః

ఓం చండమదనాయై నమః

ఓం చండదర్పనివారిణ్యై నమః

ఓం మార్తాండనయనాయై నమః

ఓం సాధ్వ్యై నమః

ఓం చంద్రాగ్నినయనాయై నమః

ఓం సత్యై నమః

ఓం పుండరీకహరాయై నమః

ఓం పూర్ణాయై నమః

ఓం పుణ్యదాయై నమః

ఓం పుణ్యరూపిణ్యై నమః

ఓం మాయాతీతాయై నమః

ఓం శ్రేష్ఠమాయాయై నమః

ఓం శ్రేష్ఠధర్మాత్మవందితాయై నమః

ఓం అసృష్ట్యై నమః

ఓం సంగరహితాయై నమః

ఓం సృష్టిహేతుకపర్థిన్యై నమః

ఓం వృషారూఢాయై నమః

ఓం శూలహస్తాయై నమః

ఓం స్థితి సంహార కారిణ్యై నమః

ఓం మందస్మితాయై నమః

ఓం స్కందమాత్రే నమః

ఓం శుద్ధచిత్తాయై నమః

ఓం మునిస్తుత్యాయై నమః

ఓం మహాభగవత్యై నమః

ఓం దక్షాయై నమః

ఓం దక్షాధ్వరవినాశిన్యై నమః

ఓం సర్వార్థ దాత్ర్యై నమః

ఓం సావిత్ర్యై నమః

ఓం సదాశివకుటుంబిన్యై నమః

ఓం నిత్యసుందర సర్వాఙ్గై నమః

ఓం సచ్చిదానంద లక్షణాయై నమః

ఓం సర్వదేవతా సంపూజ్యాయై నమః

ఓం సర్వధారాయై నమః

ఓం మహాసాధ్వ్యై నమః

## :అన్నపూర్ణాష్టకం::

********

నిత్యానందకరీ వరాభయకరీ - సౌందర్యరత్నాకరీ

నిర్ధూతాఖిలఘోరపాపనికరీ - ప్రత్యక్షమహేశ్వరీ

ప్రాలేయాచలవంశపావనకరీ - కాశీపురాధీశ్వరీ

భిక్షాం దేహి కృపావలంబనకరీ - మాతాన్నపూర్ణేశ్వరీ ||1||

నానారత్నవిచిత్రభూషణకరీ - హేమాంబరాడంబరీ
ముక్తాహారవిడంబమానవిలస - ద్వక్షోజకుంభాంతరీ
కాశ్మీరాగురువాసితాంగరుచిరా - కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలంబనకరీ - మాతాన్నపూర్ణేశ్వరీ ||2||

యోగానందకరీ రిపుక్షయకరీ - ధర్మైకనిష్ఠాకరీ
చంద్రార్కానలభాసమానలహరీ - త్రైలోక్యరక్షాకరీ
సర్వైశ్వర్యకరీ తపఃఫలకరీ - కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలంబనకరీ - మాతాన్నపూర్ణేశ్వరీ ||3||

కైలాసాచలకందరాలయకరీ - గౌరీ హ్యుమా శాంకరీ
కౌమారీ నిగమార్థ గోచరకరీ - హ్యోంకారబీజాక్షరీ
మోక్షద్వారకవాటపాటనకరీ - కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలంబనకరీ - మాతాన్నపూర్ణేశ్వరీ ||4||

దృశ్యాదృశ్యవిభూతిపావనకరీ - బ్రహ్మాండభాండోదరీ
లీలానాటకసూత్రఖేలనకరీ - విజ్ఞానదీపాంకురీ
శ్రీ విశ్వేశమనఃప్రమోదనకరీ - కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలంబనకరీ - మాతాన్నపూర్ణేశ్వరీ ||5||

ఆదిక్షాంతసమస్తవర్ణనికరీ - శంభుప్రియా శాంకరీ
కాశ్మీరే త్రిపురేశ్వరీ త్రిణయనీ - విశ్వేశ్వరీ శ్రీధరీ

స్వర్గద్వారకవాటపాటనకరీ - కాశీపురాధీశ్వరీ

భిక్షాం దేహి కృపావలంబనకరీ - మాతాన్నపూర్ణేశ్వరీ ||6||

ఉర్వీ సర్వజయేశ్వరీ జయకరీ - మాతా కృపాసాగరీ

నారీ నాలసమానకుంతలధరీ - నిత్యాన్నదానేశ్వరీ

సాక్షాన్మోక్షకరీ సదా శుభకరీ - కాశీపురాధీశ్వరీ

భిక్షాం దేహి కృపావలంబనకరీ - మాతాన్నపూర్ణేశ్వరీ ||7||

దేవీ సర్వవిచిత్రరత్నరచితా - దాక్షాయణీ సుందరీ

వామా స్వాదుపయోధరప్రియకరీ - సౌభాగ్యమహేశ్వరీ

భక్తాభీష్టకరీ సదా శుభకరీ - కాశీపురధీశ్వరీ

భిక్షాం దేహి కృపావలంబనకరీ - మాతాన్నపూర్ణేశ్వరీ ||8||

చంద్రార్కానలకోటికోటిసదృశా - చంద్రాంశుబింబాధరీ

చంద్రార్కాగ్నిసమానకుండలధరీ - చంద్రార్కవర్ణేశ్వరీ

మాలాపుస్తకపాశసాంకుశధరీ - కాశీపురాధీశ్వరీ

భిక్షాం దేహి కృపావలంబనకరీ - మాతాన్నపూర్ణేశ్వరీ ||9||

క్షత్రత్రాణకరీ సదా శివకరీ - మాతా కృపాసాగరీ

సాక్షా న్మోక్షకరీ సదా శివకరీ - విశ్వేశ్వర శ్రీధరీ

దక్షాక్రందకరీ నిరామయకరీ - కాశీపురాధీశ్వరీ

భిక్షాం దేహి కృపావలంబనకరీ - మాతాన్నపూర్ణేశ్వరీ ||10||

అన్నపూర్ణే సదాపూర్ణే - శంకరప్రాణవల్లభే

జ్ఞానవైరాగ్యసిద్ధ్యర్థం - భిక్షాం దేహీచ పార్వతి,

మాతా చ పార్వతీ దేవీ - పితా దేవో మహేశ్వరః

బాంధవ శ్శివభక్తాశ్చ - స్వదేశో భువనత్రయమ్ ||

ఇతిః శ్రీ అన్నపూర్ణాష్టకం సంపూర్ణమ్ ||

## ::శ్రీ అన్నపూర్ణా స్తోత్రం::

**********

(రచన:: ఆది శంకరాచార్య విరచితం)

నమః శివాభ్యాం నవయౌవనాభ్యాం

పరస్పరాశ్లిష్టవపుర్ధరాభ్యామ్ |

నగేంద్రకన్యావృషకేతనాభ్యాం

నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||1||

నమః శివాభ్యాం సరసోత్సవాభ్యాం

నమస్కృతాభీష్టవరప్రదాభ్యామ్ |

నారాయణేనార్చితపాదుకాభ్యాం

నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||2||

నమః శివాభ్యాం వృషవాహనాభ్యాం

విరించివిష్ణ్వింద్రసుపూజితాభ్యామ్ |

విభూతిపాటీరవిలేపనాభ్యాం

నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||3||

నమః శివాభ్యాం జగదీశ్వరాభ్యాం

జగత్పతిభ్యాం జయవిగ్రహాభ్యామ్ |

జంభారిముఖ్యైరభివందితాభ్యాం

నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||4||

నమః శివాభ్యాం పరమౌషధాభ్యాం

పంచాక్షరీపంజరరంజితాభ్యామ్ |

ప్రపంచసృష్టిస్థితిసంహృతాభ్యాం

నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||5||

నమః శివాభ్యామతిసుందరాభ్యాం

అత్యంతమాసక్తహృదంబుజాభ్యామ్ |

అశేషలోకైకహితంకరాభ్యాం

నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||6||

నమః శివాభ్యాం కలినాశనాభ్యాం

కంకాళకల్యాణవపుర్ధరాభ్యామ్ |

కైలాసశైలస్థితదేవతాభ్యాం

నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||7||

నమః శివాభ్యామశుభాపహాభ్యాం

అశేషలోకైకవిశేషితాభ్యామ్ |

అకుంఠితాభ్యాం స్మృతిసంభృతాభ్యాం

**నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||8||**

**నమః శివాభ్యాం రథవాహనాభ్యాం**

**రవీందువైశ్వానరలోచనాభ్యామ్ |**

**రాకాశశాంకాభముఖాంబుజాభ్యాం**

**నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||9||**

**నమః శివాభ్యాం జటిలంధరాభ్యాం**

**జరామృతిభ్యాం చ వివర్జితాభ్యామ్ |**

**జనార్దనాబ్జోద్భవపూజితాభ్యాం**

**నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||10||**

**నమః శివాభ్యాం విషమేక్షణాభ్యాం**

**బిల్వచ్ఛదామల్లికదామభృద్భ్యామ్ |**

**శోభావతీశాంతవతీశ్వరాభ్యాం**

**నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||11||**

**నమః శివాభ్యాం పశుపాలకాభ్యాం**

**జగత్త్రయీరక్షణబద్ధహృద్భ్యామ్ |**

**సమస్తదేవాసురపూజితాభ్యాం**

**నమో నమః శంకరపార్వతీభ్యామ్ ||12||**

**స్తోత్రం త్రిసంధ్యం శివపార్వతీభ్యాం**

**భక్త్యా పఠేద్ద్వాదశకం నరో యః |**

స సర్వసౌభాగ్యఫలాని

భుంక్తే శతాయురాంతే శివలోకమేతి ||13||

## ::అన్నపుర్ణ మాత విశిష్టత::

***********

దసరా ఉత్సవాలలో మూడో రోజు అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. సకల ప్రాణికోటికి జీవనాధారం అన్నం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఈ రూపంలో అమ్మ రసపాత్రను ధరించి దర్శనమిస్తుంది. ఆధిభిక్షువైన ఈశ్వరుడికి భిక్షపెట్టిన దేవత అన్నపూర్ణాదేవి.

ఈమెను ధ్యానిస్తే మేధాశక్తి వృద్ధి చెందుతుంది. మధుర భాషణం, సమయస్ఫూర్తి, వాక్ సిద్ధి, శుద్ధి, భక్తిశ్రద్ధలు, ఐశ్వర్యం కలుగుతాయి. మానవుణ్ణి సకల సంపూర్ణుడిగా ఈ దేవి అనుగ్రహిస్తుంది. ప్రపంచ సృష్టి పోషకురాలు ' అమ్మ ' అనే అంతరార్థం ఈ అవతారంలో కనిపిస్తుంది. అమ్మ ధరించిన రసపాత్ర అక్షయ శుభాలను అందిస్తుంది. బుద్ధి, జ్ఞానాలను ఈ తల్లి వరంగా ఇస్తుంది. పరిపూర్ణ భక్తితో తనను కొలిచే భక్తుల పోషణాభారం ఈమె వహిస్తుందని ఆర్షవాక్యం.

తెల్లని పుష్పాలతో అమ్మను పూజించాలి.

భగవంతుని సన్నిధిని కోరుకునే మానవుడు, ముందుగా అన్నాన్ని ప్రణమిల్లమనండని మనుధర్మశాస్త్రం పేర్కొంటోంది.

జ్ఞానాన్వేషకులైన మునులు అన్నాన్ని అలక్ష్యం చేయరు. కడుపులో ఆకలి అనే అగ్నిని పుట్టించేది అన్నపూర్ణమ్మకాగా, ఆ మంటని చల్లార్చేది కూడ ఆ చల్లని తల్లే. ఆ తల్లి కాశీనగరంలో కాశీ అన్నపూర్ణేశ్వరిగా అవతరించి భక్తులను అనుగ్రహిస్తోంది.

ఆ అన్నపూర్ణమ్మ తల్లి శివుడికి భిక్ష వేయడానికి కారణం వెనుక ఒక కథ ఉంది.

బ్రహ్మదేవుని గర్వమణిచేందుకై పరమశివుడు, బ్రహ్మ తలల్లో ఒక తలను ఖండించగా, బ్రహ్మహత్యాదోషం చుట్టుకుంది. ఆ హత్యాదోషం పరమశివుని కడుపులో ఆకలిమంటగా రూపుదాల్చింది. ఆకలి బాధను తీర్చుకునేందుకై పరమశివుడు కపాల భిక్షాపాత్రను పట్టుకుని యాచిస్తూండేవాడు. ఆ భిక్షపాత్రలో ఆదిశక్తి అన్నం పెట్టగా, ఆ భిక్షాపాత్ర నిండాలన్నది విధి. అందుకై ఆదిశక్తి అన్నపూర్ణ అవతారాన్ని ధరించింది. ఆదిభిక్షువు పాత్రను అన్నంతో నింపింది. ఫలితంగా స్వామిని పట్టుకున్న బ్రహ్మహత్యాదోషం వెనక్కి తగ్గింది.

శివుడికి భిక్ష వేసే సమయంలో అన్నపూర్ణేశ్వరీ దేవి అన్నదానం గురించి చెప్పిన విశేషాలు...

అన్నదానం ఎవరికి చేయాలి ?
మన పురాణాలలో ఏమి చెప్పబడింది ?

మన పురాణాల ప్రకారం, అన్నానికి అధిదేవత అన్నపూర్ణ.
ఆవిడ సాక్షాత్తు శివునికి భిక్ష వేసిందని చెబుతారు.
అందుకే అన్నదానాన్ని మహాదానమనీ ఎంతో ఉత్కృష్టమైంది పేర్కొంటారు.

మనం అన్నదానం చేసేటప్పుడు అవతలివారు ( స్వీకరించేవారు లేక తినేవారు ) మనకు ప్రత్యుపకారం చేయలేని స్థితిలో ఉన్న వారై ఉండాలి.

అంటే ఆహారాన్ని తీసుకునేవారు అనాధలు గానీ, అభాగ్యులు గానీ, నిరుపేదలు గానీ, వికలాంగులు గానీ, అశక్తులు గానీ అయి ఉండాలి.

అలా కాకుండా మిగిలిన వారికి ఎవరికి అన్నదానం చేసినా కూడా అన్నపూర్ణా దేవి సంతుష్టి చెందదనీ, సంపూర్ణ ఫలితం దక్కదనీ మన శాస్త్రాలు చెబుతున్నాయి.

అంతేకాకుండా శుభకార్యాలలోనూ, పితృ కర్మలలోనూ, పుణ్య క్షేత్రాలలోనూ చేసే అన్నదానాలకు ఎటువంటి షరతులూ వర్తించవు.

అలా కాకుండా తినగలిగే శక్తి, ఆహారాన్ని సమకూర్చుకోగల స్థోమత గలవాళ్ళకు అన్నదానం చేసినట్లయితే,
దాని యొక్క పవిత్రత ధ్వంసమై అన్నదానం చేసిన వారికి గానీ, వారి కుటుంబ సభ్యులకు గానీ ఖచ్చితంగా ఆరోగ్యపరంగాగానీ, ఆర్ధికంగాగానీ, మానసిక వ్యాకులతతో గానీ బాధపడతారని మన పురాణాలలో పేర్కొనబడింది.

ఇదే విషయాన్ని ఒక సందర్భంలో బదరీనాథ్ క్షేత్రంలోని గురువు గారు స్పందిస్తూ "అవును అన్నదానం అనేది పవిత్రమైన పుణ్యకార్యం. అనాధలు అభాగ్యులు, నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులు అశక్తులు కానివారికి అన్నదానం చేసేటప్పుడు ఖచ్చితంగా అమ్మవారికి పూజ చేయాలనీ లేదా

దైవనామంతో పేర్కొంటూ దైవసేవగా చేయాలని లేని పక్షంలో ఫలితాలు విరుద్ధంగా ఉంటాయని" తెలియపరిచారు.

కాబట్టి మనం ఎలాంటివారికి అన్నదానం చేస్తున్నామని గమనించుకోవడం ఎంతో కీలకమైన అంశం. ఎందుకంటే అన్నదానం ఒక దైవ కార్యం. అన్నదానం యొక్క పవిత్రతను మనం కాపాడినప్పుడే, మనల్ని ఆ దైవం తప్పక రక్షిస్తుంది.

అలా కాకుండా నిర్లక్ష్యపూరితంగా, దుర్గంధ భరిత వాతావరణంలో అన్నదానం చేస్తే, ప్రతి మెతుకు మెతుకు లోనూ ఉండే ఆ దైవ స్వరూపాన్ని మనం కించపరిచినట్లే. అది మనకూ, మన కుటుంబాలకూ ఏమాత్రం మంచిది కాదు.

అదే విధంగా అవతలి వాని నుంచి మనం ఏమీ ఆశించకుండా నిస్వార్థం గా అన్నదానం చేయడమనేది కూడా ఎంతో ముఖ్యమైనది మరియు విలువైన అంశం.

"అన్నం పరబ్రహ్మ స్వరూపం" అని అన్నారు. భగవంతుని సన్నిధిని కోరుకునే మానవుడు, ముందుగా అన్నాన్ని ప్రణమిల్లమనండని మనుధర్మశాస్త్రం పేర్కొంటోంది. జ్ఞానాన్వేషకులైన మునులు అన్నాన్ని అలక్ష్యం చేయరు. కడుపులో ఆకలి అనే అగ్నిని పుట్టించేది అన్నపూర్ణమ్మ కాగా, ఆ మంటని చల్లార్చేది కూడ ఆ చల్లని తల్లే. ఆ తల్లి కాశీనగరంలో కాశీ అన్నపూర్ణేశ్వరిగా అవతరించి భక్తులను అనుగ్రహిస్తోంది.

□::ఆ అన్నపూర్ణమ్మ తల్లి కాశీలో కొలువై ఉండటం వెనుక ఒక కథ ఉంది::□

******************

బ్రహ్మదేవుని గర్వమణిచేందుకై పరమశివుడు, బ్రహ్మ తలల్లో ఒక తలను ఖండించగా, బ్రహ్మహత్యాదోషం చుట్టుకుంది. ఆ హత్యాదోషం పరమశివుని కడుపులో ఆకలిమంటగా రూపుదాల్చింది. ఆకలి బాధను తీర్చుకునేందుకై పరమశివుడు కపాల భిక్షాపాత్రను పట్టుకుని యాచిస్తూండేవాడు. ఆ భిక్షపాత్రలో ఆదిశక్తి అన్నం పెట్టగా, ఆ భిక్షాపాత్ర నిండాలన్నది విధి. అందుకై ఆదిశక్తి అన్నపూర్ణ అవతారాన్ని ధరించింది. ఆదిభిక్షువు పాత్రను అన్నంతో నింపింది. ఫలితంగా స్వామిని పట్టుకున్న బ్రహ్మహత్యాదోషం వెనక్కి తగ్గింది.

మరి ఆ తల్లి వారణాశికి వచ్చిన కథ సంగతి ఏమిటి? ఈశ్వరునికి ప్రియాతిప్రియమైన కాశీ నగరంలో దేవదత్తుడు, ధనుంజయుడు అనే ఇద్దరు సోదరులు ఉన్నారు. దేవదత్తుడు అష్టైశ్వార్యాలతో తులతూగు తూండగా, ధనుంజయుడు మాత్రం నిత్య దారిద్ర్యంతో సతమతమవుతుండేవాడు. ఒక రోజు ధనుంజయుడు మణికర్ణికా స్నానఘట్టంలో ముఖ ప్రక్షాళన చేసుకుని, కాశీవిశ్వేశ్వరుని దర్శించుకుని, తినేందుకు ఏమీ దొరక్కపోవడంతో, ఆకలితో నకనకలాడుతూ కాశీ ముక్తి మంటపంలో కూర్చున్నాడు. 'నేను ఇలా ఆకలిదప్పులతో అలమటించడానికి కారణమేమిటి? నేను గతజన్మలో ఎవరికి అన్యాయం చేసాను? అని ఆలోచిస్తూ నీరసంతో నిద్రలోకి జారిపోయాడు. నిద్రలో అతనికొక కల. ఆ కలలో సన్యాసి గోచరించి ఇలా చెప్పాడు. 'దరిద్ర ధనుంజయా! పూర్వకాలంలో కంచిలో శత్రు మర్దనుడనే రాజకుమారుడు ఉండేవాడు. అతనికి హేరంబుడు అనే ప్రియ మిత్రుడూ ఉన్నాడు. వాళ్ళిద్దరూ వేటకెళ్ళి దారి తప్పిపోయారు. ఆకలితో అల్లాడిపోయారు. అలా తిరిగి తిరిగీ సూర్యాస్తమయ సమయానికి ఓ మునీశ్వరుని దర్శించు కున్నారు. ఆ మునీశ్వరుడు

మిత్రులిద్దరినీ తన ఆశ్రమానికి తీసుకువెళ్ళి మంచి నీళ్లిచ్చి, ఆకలి మంటలు చల్లారేందుకు పాలలో ఉడికించిన బియ్యపుపిండి ఫలహారాన్ని ఇచ్చాడు. ఆకలితో నకనకలాడుతూన్న శత్రుమర్దన రాజ కుమారునికి ఆ పదార్థం అమృతంలా తోచింది. ఒక్క చుక్క మిగల్చకుండా అంతా తాగేశాడు. అతని మిత్రుడు హేరంబునికి ఆ పదార్థం నచ్చక పోవడంతో కొంచెం తాగి, మిగతా వదిలేశాడు. అలా అన్నాన్ని అవమానపరిచి నందుకు హేరంబునిగా ఉన్న నీవు, ఈ జన్మలో దరిద్ర ధనుంజయునిగా జన్మించావు.

రాజకుమారుడైన శత్రుమర్దనుడు నీ అన్న దేవదత్తునిగా జన్మించి సకల భోగాలను అనుభవిస్తున్నాడు. అన్నాన్ని అవమాన పరిచినందుకుగాను నిన్ను అన్నదోషం వెంటాడు తోంది. ఈ స్థితి నుంచి నువ్వు బయటపడాలంటే అన్నపూర్ణేశ్వరీదేవిని శరణు వేడుకో. నియమ నిబంధనలతో అన్నపూర్ణ వ్రతాన్ని అనుసరించి, నీ దరిద్రాన్ని దూరం చేసుకో" అని చెప్పి సన్యాసి అంతర్ధానం అయ్యాడు. కల నుంచి మేల్కొన్న ధనుంజయుండికి అన్నపూర్ణ వ్రతాన్ని ఎలా చేయాలో తెలియదు. అప్పటి నుంచి కనబడినవారినంతా అన్నపూర్ణ వ్రతాన్ని ఎలా చేయాలని అడుగసాగాడు. అలా అర్థిస్తూ, అర్థిస్తూ కామరూపదేశానికి చేరుకున్నాడు. అక్కడ ఓ కొండప్రక్కన కొంతమంది దేవకన్యలు ఏదో పూజను చేస్తూండడం అతని కంట్లో పడింది. వారి దగ్గరకెళ్లి ఎవరిని పూజిస్తున్నారని అడిగిన ధనుంజయునికి, అన్నపూర్ణేశ్వరీ దేవిని పూజిస్తున్నామన్న జవాబు లభించింది. అతని సంతోషానికి ఎల్లలు లేవు. ధనుంజయుని అభ్యర్థనతో దేవతలు అతనికి అన్నపూర్ణ వ్రతం చేసే విధానాన్ని చెప్పారు. ఇంటికి తిరిగివచ్చిన ధనుంజయుడు ఎటువంటి ఆటంకం లేకుండా

అన్నపూర్ణేశ్వరీ వ్రతాన్ని చేసి, ఆ తల్లిని పూజించి, ఆ తల్లి అనుగ్రహానికి పాత్రమయ్యాడు. దరిద్రబాధలను అనుభవించిన ధనుంజయుడు ఒక్కసారిగా ఐశ్వర్యవంతుడయ్యాడు.

ధనవంతుడవగానే ధనుంజయుని కామపిశాచి పట్టుకుంది. కట్టుకున్న భార్యను నిర్లక్ష్యం చేస్తూ మరొక స్త్రీతో కాపురాన్ని మొదలుపెట్టాడు. ఒక రోజు పెద్ద భార్యతో కూర్చుని అన్నపూర్ణ వ్రతాన్ని ముగించిన ధనుంజయుడు చేతికి వ్రత దారంతో చిన్న భార్య ఇంటికి వెళ్ళాడు. నన్ను వెళ్లగొట్టేందుకు నీ పెళ్ళాం ఈ దారాన్ని కట్టిందా? అంటూ ఆ దారాన్ని తెంపి దూరంగా విసిరేసింది అతని రెండవ భార్య. అంతటితో ఊరుకోకుండా ఆ దారాన్ని అగ్నికి ఆహుతి చేసింది. ఉదయాన్నే నిద్రలేచిన ధనుంజయుడు నోముతాడు తన చేతికి లేకపోవడాన్ని చూసి, భయపడి మరొక తాడును కట్టుకున్నాడు.

కానీ, జరగాల్సినదంతా జరిగిపోయింది. అన్నపూర్ణకు అపచారం జరిగిపోయింది. కుబేరునిగా ఉన్న ధనుంజయుడు మరలా కుచేలునిగా మారిపోయాడు. అనంతరం ఎన్ని వ్రతాలు చేసినప్పటికీ, అతనికి అన్నపూర్ణ కటాక్షం లభించలేదు. ఇక నాకేది గతి అంటూ మరలా కామరూప దేశానికి పరుగెత్తాడు. తనకు అన్నపూర్ణవ్రతం బోధించిన చోట దృశ్యన్ని చూసి, అతనికి ఆశ్చర్యమ నిపించింది. అప్పుడు పూజ చేసిన చోట ఒక బావి కనిపించింది. జీవితంపై విరక్తి చెందిన ధనుంజయండు కళ్ళు మూసుకుని ఆ బావిలో దూకాడు. అయితే చీకటిలో బావిలో దూకిన ధనుంజయుడు చనిపోలేదు.

ఒక్కసారిగా బావిలోపల కళ్ళు మిరమిట్లు గొలిపే వెలుగు కనిపించింది. అక్కడ ఓ అద్భుత దృశ్యం అతని కంటబడింది. అక్కడొక కొలను. ఆ కొలను పక్కన పూజలో నిమగ్నమైన దేవతలు. ఎటుచూసినా వేదఘోషలు. చెవులకింపైన సంగీతం. అక్కడ స్ఫటిక శరీరాకృతితో ఓ పురుషుడు ఆనందతాండవం చేస్తున్నాడు. ఆతని కొప్పులో నెలవంక. నుదుట మూడు కన్నులు. ఆ శరీరమంతా ఆభరణాలతో ధగధగ మెరిసిపోతోంది. ఆయనకు ఎదురుగా ఓ రత్న సంహాసనంపై ఓ మాత కుర్చుని అతని నృత్యాన్ని ఆసక్తితో చూస్తోంది. ఇంతలో కొంతమంది దేవతలు ధనుంజయుని చూసి అతడిని గెంటి వేయడానికి ఉద్యుక్తులయ్యారు. అప్పుడా మాత వారిని వారించింది. ఆమె ధనుంజయుని దగ్గరకు పిలిచి, "నువ్వు ఇన్నాళ్ళూ ఏ అన్నపూర్ణేశ్వరీ దేవిని చూడాలనుకుంటున్నావో, ఆ అన్నపూర్ణేశ్వరీ దేవిని నేను. రుద్రుని రుద్రతాండవాన్ని చూసేందుకై ఇక్కడికొచ్చాను. నువ్వు చేసిన వ్రతాలు, ఆ పుణ్యం వలన నన్ను చూసే భాగ్యానికి నోచుకున్నావు. ఇది బ్రహ్మాదులకు కూడ దక్కని అవకాశం" అని చెప్పింది.

అప్పుడు ధనుంజయుడు భక్తి పారవశ్యంతో, "మాతా! మీ ఇద్దరి దర్శనభాగ్యంతో నా జన్మ తరించింది" అని పలికాడు. అన్నపూర్ణేశ్వరీ దేవి చిరునవ్వులు చిందిస్తూ, "ధనుంజయా! ఇకపై ఎవరు అన్నపూర్ణ వ్రతాన్ని చేస్తారో, వారికి కరువు వంటి బాధలుండవు. ఏ ఇంట్లో నన్ను పూజిస్తారో, ఆ ఇంట్లో నేను వచ్చి కొలువుంటాను. ఆ ఇల్లు ఐశ్వర్యాలతో కళకళలాడుతుంది. నువ్వు ఇంటికి వెళ్ళి, మరలా వ్రతాన్ని ప్రారంభించు. నీకు సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి. నేను భూలోకవాసుల కోసం కాశీ నగరానికే వస్తున్నాను. నా కోసం

నువ్వొక ఆలయాన్ని నిర్మించు" అని ఆనతిచ్చింది. ధనుంజయుడు అమ్మవారి ఆనతిని అనుసరించి కాశీలో ఓ ఆలయాన్ని నిర్మించాడు. అదే కాశీ అన్నపూర్ణేశ్వరాలయం.

నిత్యాన్నదానేశ్వరిగా, నిటాలాక్ష ప్రాణేశ్వరిగా, అన్నపూర్ణా దేవి తన బిడ్డలైన మనకే కాక సకలజీవ రాసులన్నిటికీ, ఆహారాన్ని ప్రసాదిస్తుంది. తద్వారా ఈ జీవకోటి నశించి పోకుండా కాపాడుతుంది. ఇలా జీవకోటికి ఆహారాన్నందించే అన్నపూర్ణాదేవి నిజ నివాసం ఆది స్మశానమైన వారణాసి క్షేత్రం. ఆ క్షేత్రాధిష్ఠాన దేవుడైన ఆ ఆదినాధుడు విశ్వేశ్వరుడి ప్రియపత్ని శ్రీ అన్నపూర్ణాదేవి. ఆమెనే కాశీఅన్నపూర్ణా అని పిలుస్తారు. దసరా పండుగ సందర్భాలలో దుర్గాలయంలో దుర్గమ్మ తల్లికి అన్నపూర్ణమ్మ అలంకారాన్ని కూడ చేస్తుంటారు. అయితే దుర్గాలయంలో ఈ అన్నపూర్ణాదేవి అలంకారాన్ని వేయడంలో పరమార్థం ఏమిటి అని అడిగితే, ఈ అన్నపూర్ణదేవి కూడా అమ్మవారి దివ్యస్వరూపాల్లో ఒక రూపమే. సాక్షాత్తు తన భర్త అయిన పరమేశ్వరుడే ఆదిభిక్షువుగా యాచనకి వస్తే ఆ తల్లి అన్నపూర్ణా ఆయనకి భిక్షని ప్రసాదిస్తుంది. ఇదీ అలంకారంలోని దృశ్యం.

దీన్ని చూసి మనం గ్రహించాల్సింది ఏమంటే, తల్లికి బిడ్డలంటే ఎంతో ప్రేమ. ఏ తల్లైనా తన బిడ్డలందరికీ కడుపునిండా తిండిపెట్టుకోవాలనుకుంటుంది. అందుకోసం ఎంతకష్టాన్నైనా పడుతుంది. అలాగే దుర్గమ్మ కూడా అన్నార్తుల పాలిటి అన్నపూర్ణగా మారి, వారి ఆకలిని తీరుస్తోంది. అది ఆమెకి అత్యంత ప్రీతిపాత్రమైన కార్యం. ఆకలేసి యాచించిన తన భర్తకే ఆమె అన్నాన్ని సమర్పిస్తోంది. అంటే ఈ లోకంలో అ అన్నార్తులైన వారినందరినీ సాక్షాత్తు శివ

స్వరూపులుగా మనం భావించాలి. అలా ఎప్పుడైతే మనం భావిస్తామో అప్పుడు మనమంతా సాక్షాత్తు ఆ అన్నపూర్ణాదేవిస్వరూపమే అవుతాం. ఆ న్నార్తుల ఆకలిని తీర్చే అన్నపూర్ణల మవుతాం. లోకంలో ఆకలిని తీర్చడం కన్నామిన్న అయిన దానం ఏముంది? అందుకే అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదంటారు. కాబట్టి మనం కూడా ఈ అలంకారంలోని పరమార్థాన్ని గ్రహించి అన్నదాతలుగా, అన్నపూర్ణలుగా మారాలి. వీలైనంత వరకూ అన్నార్తులు అలమటించి పోకుండా కాపాడాలి.

ఒక్కసారి ఆ నిత్యాన్నదానేశ్వరి అన్నపూర్ణాదేవిని మనకి ఆ శక్తినివ్వమని ఆ బుద్ధినివ్వమని భక్తితో ప్రార్థించు కోవలెను. ఆ తల్లి భక్తాభీష్టప్రదాయిని. మనం కోరుకున్న కోరికలను తీర్చే కల్పవల్లి.



# శ్రీ చక్రార్చన

శ్రీ చక్రం సమస్తములైన శ్రీ విద్యలకు సర్వోత్కృష్ట మైన పరమ సూక్ష్మమైన రూపం . తాంత్రికమతంలో ఉన్న మంత్రాలలో శ్రీ చక్రం చాలా ప్రసస్థమైనది .

శ్రీ చక్రాన్ని మించిన యత్రం వేరొకటి లేదని శాస్త్రవేత్తల అభిప్రాయము .

శ్రీవిద్య - పరంజ్యోతి - పరా - నిష్కళాశాంభవీ - అజపా అనే పంచ మాతృకలు పంచకోశాలుగా ఈ శ్రీ చక్రంలో పూజింపబడుచున్నారు .

వీటిలో శ్రీవిద్య (ఆనంద స్వరుపిణి ) మధ్య బిందువు మిగిలిన పరంజ్యోతి - పరా - నిష్కళాశాంభవీ - అజపా చుట్టూ నలువంకల నిల్చి పూజలందుకొంటున్నారు .

చత్వారి శివచక్రాణి శక్తి చక్రాణి పంచ చ
నవచక్రమిదం జ్ఞేయం శ్రీ చక్రం శివయోర్వపుః

శివపరమైన చక్రాలు నాలుగు , శక్తిపరమైన చక్రాలు ఐదు . కలిసి మొత్తం తొమ్మిది .

త్రైలోక్య మోహన చక్రం

సర్వాశా పరిపూరక చక్రం

సర్వసంక్షోభక చక్రం .

సర్వ సౌభాగ్య దాయక చక్రం

సర్వార్థ సాధక చక్రం

సర్వ రక్షాకర చక్రం

సర్వరోగ హర చక్రం

సర్వసిద్ధి ప్రద చక్రం

సర్వానందమయ చక్రం

అట్టి శ్రీ చక్రం పార్వతీ పరమేశ్వరుల శరీరమని తెలుసుకోవాలి .

శివశక్తి సంభంధమైన ఈ తొమ్మిది చక్రాలను నవావరణ లంటారు . అట్టి నవావరణలతో కూడిన శ్రీ చక్ర సామ్రాజ్యానికి శ్రీ విజయదుర్గా దేవిని మహారాణిగా గుర్తించాలి . శ్రీ చక్రం యొక్క యంత్ర , తంత్ర , మంత్రాల విధానాన్ని శ్రీవిద్య అంటారు .

ఈ శ్రివిద్యను ఉపాసించిన వారు పద్నాలుగుమంది .

" విష్ణుః శివః సురజ్యేష్టః మనుశ్చంద్రో ధనాదిపః

లోపాముద్ర తధాగస్త్యః స్కందః కుసుమసాయకః

సురాధీశో రౌహిణేయః దత్తాత్రేయా మహామునిః

దుర్వాసా ఇతి విఖ్యాత ఏతే ముఖ్యా ఉపాసకాః "

విష్ణువు , శివుడు , బ్రహ్మ, మనువు , చంద్రుడు ,కుబేరుడు , లోపాముద్ర , అగస్త్యుడు , కుమారస్వామి , మన్మధుడు , ఇంద్రుడు , శ్రీకృష్ణుడు , దత్తాత్రేయుడు , దుర్వాసుడు అనే పద్నాలుగు మంది శ్రివిద్యోపాసకులలో ముఖ్యులు .

శ్రీ చక్రారాధన చేసినట్టివారు సకలభోగ భాగ్యలను సుఖ సంతోషాలను ఆధ్యాత్మిక శక్తిని పొందగలరు . శ్రీ అంటే సమస్త సంపదలు . శ్రీ చక్రమంటే సిరులను ప్రసాదించే చక్రం . శ్రీ చక్ర నిర్మాణం భూ ప్రస్తారం , మేరు ప్రస్తారం ,

1వ ఆవరణ ను త్రైలోక్య మోహన చక్రం అంటారు.
2వ రేఖ పై అష్టమాత్రుకలు కొలువై ఉంటారు.
3వ రేఖ పై ముద్రా శక్తులు కొలువై ఉంటారు.
ఈ ప్రధమావరణ చక్ర నాయకి "త్రిపుర".
ప్రకట యోగినులు పూజ అనంతరం చక్ర మధ్యం లో చక్ర నాయకి త్రిపుర ను మూల మంత్రం తో అర్చిస్తారు. సర్వసంక్షోభిణి ముద్ర ను ప్రదర్శించి నివేదనం సమర్పించాలి.

2వ ఆవరణను సర్వాశపూరక చక్రం అంటారు. ఈ చక్రం లోని దేవతలను గుప్త యోగినులు అంటారు. చక్ర నాయకి "త్రిపుర సుందరి".. ఈ ఆవరణ షోడశదళ పద్మం. ఈ ఆవరణలో ఈ యోగినులను అప్రదక్షిణంగా పూజించాలి. అనంతరం సర్వ విద్రావణి ముద్ర ను ప్రదర్శించి నివేదనం సమర్పించాలి

3వ ఆవరణ ను సర్వ సంక్షోభణ చక్రం అంటారు. ఇది అష్టదళ చక్రం. ఈ చక్రం లోని దేవతలను గుప్తతర యోగినులు అంటారు. చక్ర అష్ట దళాలలో వీరు కొలువై ఉంటారు. చక్ర నాయకి "త్రిపుర సుందరి". వీరిని పూర్వాదిగా యంత్రం లో చూపిన విధంగా పూజించాలి. అనంతరం సర్వాకర్షిణి ముద్ర ప్రదర్శించి ధూప దీప నైవేద్యాలు సమర్పించాలి.

4వ ఆవరణను సర్వ సౌభాగ్య చక్రం అంటారు. ఈ ఆవరణ దేవతలను సాంప్రదాయ యోగినులు అంటారు. దీనిని చతుర్దశార చక్రం అంటారు. యంత్రం లో చూపిన స్థానాల్లో పూజించాలి. అనంతరం సర్వ వశంకరి ముద్ర ప్రదర్శించి ధూప దీప నైవేద్యాలు సమర్పించాలి.

5వ ఆవరణను సర్వార్థ సాధక చక్రం అంటారు. దీనిని బహిర్దశార చక్రం అంటారు. ఈ చక్రం లోని దేవతలను కులయోగినులు అని అంటారు. యంత్రం లో చూపిన స్థానాల్లో పూజించాలి. చక్ర నాయకి "సర్వ సిద్ధిప్రద". ని ఛక్ర మధ్యం లో పూజించాలి. అనంతరం సర్వోన్మాద ముద్ర ను ప్రదర్శించి ధూప దీప నైవేద్యాలు సమర్పించాలి

6వ ఆవరణను సర్వరక్షాకర చక్రం అంటారు. దీనిని అంతర్దశార చక్రం అంటారు.. ఈ ఆవరణ దేవతలను నిగర్భయోగినులు అని అంటారు. చక్ర నాయకి 'త్రిపుర మాలిని'. యంత్రం లో చూపిన స్థానాల్లో పూజించాలి. అనంతరం సర్వ మహాంకుశ ముద్ర ను ప్రదర్శించి ధూప దీప నైవేద్యాలు సమర్పించాలి.

7వ ఆవరణ ను సర్వరోగహర చక్రం అంటారు. దీనిని అష్టకోణ చక్రం అంటారు. ఈ ఆవరణ దేవతలను రహస్య యోగినులు అంటారు. యంత్రం లో చూపిన స్థానాల్లో పూజించాలి. చక్ర నాయకి 'సిద్ధాంబ'. సర్వ ఖేచరి ముద్ర ను ప్రదర్శించి ధూప దీప నైవేద్యాలు సమర్పించాలి

8వ ఆవరణను సర్వసిద్ధిప్రద చక్రం అంటారు. దీనిని త్రికోణ చక్రం అంటారు. ఈ ఆవరణ దేవతలను పరాపర రహస్య యోగినులు అంటారు. చక్ర నాయకి

'త్రిపురాంబిక'. యంత్రం లో చూపిన స్థానాల్లో పూజించాలి. అనంతరం సర్వబీజ ముద్ర ను ప్రదర్శించి ధూప దీప నైవేద్యాలు సమర్పించాలి.

8వ ఆవరణ దేవతా పూజానంతరం నిత్యామండల దేవతలను పూజ చేయాలి. అమ్మకు గురువు కు అభేదం. లలితా సహస్రనామ స్తోత్రం లో అమ్మవారి ని గురుమండల రూపిణ్యై నమః,గురుమూర్తయే నమః అంటారు. గురు మండలం ని పూజించాలి

9వ ఆవరణ యే శ్రీ చక్రం లోని బిందువు. లలితా త్రిపుర సుందరీ పరాభట్టారిక కొలుపై ఉంటారు. బిందు స్థానం లో లలితా త్రిపుర సుందరీ పరాభట్టారిక ను పూజించాలి. యోని ముద్ర ను ప్రదర్శించి ధూప దీప నైవేద్యాలు సమర్పించాలి.

పళ్ళు బెల్లం దధ్యన్నం (దధ్ధోజనం) గుడాన్నం ( అన్నం పై బెల్లం వేసి) హరిద్రాన్నం ( నిమ్మ పులిహోర). ఏదేని అన్న ప్రసాదం అమ్మవారి కి దండి గా ఉంటుంది. అభిషేకం చేస్తే ఖచ్చితంగా అన్న ప్రసాదం ఉండాలి. మహా నివేదన శ్రేష్ఠమైనది.

లలితా సహస్రనామ స్తోత్రము పారాయణ చేయడం మంచిది.

గమనిక: పంచమ షష్టమావరణ ల యంత్రాలు ఒకటే. పేరు మారుతుంది అంతే.

అంతర్దశారం మరియ బహిర్దశారం

ప్రతి ఆవరణ కు దేవతా పూజా విధానం గురుముఖతః నేర్చుకోవాలి.

సర్వే జనాః సుఖినోభవంతు లోకా సమస్తాః సుఖినోభవంతు

ఓం శాంతిః శాంతిః శాంతిః

## ద్వితీయావరణ పూజా షోడశార చక్రము




సర్వాశాపూరక చక్రము - గుప్తయోగినీ పూజ

## తృతీయావరణ పూజా అష్టదళ చక్రము




సర్వ సంక్షోభణ చక్రము గుప్తతర యోగినీపూజ